క్లుప్తంగా

రాయితీపై గడ్డి విత్తనాలు

నిడమనూరు : పశువులు, పాడిగేదల మేత కోసం గడ్డి విత్తనాలు రాయితీపై అందజేస్తున్నట్లు పశువైద్య సంచాలకులు వెంకట్‌రెడి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జొన్న రకం సీహెచ్‌ఎస్‌24ఎంఎఫ్ తరహా గడ్డి విత్తనాల ఐదు కిలోల బ్యాగ్‌కు రూ.123లకు విక్రయించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న పాడి రైతులు నిడమనూరు పశు వైద్యశాలలో సంప్రదించాలని సూచించారు. 75శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో పలు ప్రాంతాలు, మిల్లులకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో రూరల్ ఏఈ బి అమర్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాద్గార్‌పల్లి గ్రామంలో నూతన సబ్‌స్టేషన్‌కు వచ్చే 33కేవీ లైన్ ఎరక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈసందర్భంగా ఇండస్ట్రీయల్ -2 ఫీడర్ పరిధిలోని మిల్లులకు ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్ర 5గంటల వకు విదుŕ్య్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. గృహ వాణిజ్య, వ్యవసాయ విద్యుత్‌వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకారించాలని పేర్కొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న హిమాంత్ కుమార్

కొండమల్లేపల్లి : మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తనయుడు హిమావంత్‌కుమార్ జన్మదినం సందర్భంగా షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటుచేశారు. ఈ టోర్నీని శనివారం హిమాంత్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరాం, రమావత్ రమేష్, వాజిద్ పాషా, లింగంయాదవ్, పంగ లాలయ్య, జహంగీర్, రాపర్తి శ్రీను, యాదగిరి, పంగ లామయ్య, యాదయ్య, హరికృష్ణ, వెంకటేష్, అఫ్రోజ్, పంగ మల్లేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆగస్టు 3న నిర్వహించనున్న ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య అన్నారు. శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ హక్కులను సాధించుకునేందుకు ఎరుకలు సిద్ధం కావాలన్నారు. ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలుగుతామన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు పెద్దఎత్తున తరలిరవాలన్నారు. ముందుగా ×చలో హైదరాబాద్÷ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు పోల వెంకటేశ్వర్లు, కళ్యాణ్, కలీస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకుస్వీయ అధ్యయనం కీలకం

రామగిరి(నల్లగొండ): విద్యార్థులకు, అధ్యాపకులకు స్వీయ అధ్యయనం తప్పనిసరి అని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టక్ సముద్రాల ఉపేందర్ అన్నారు. శనివారం నల్లగొండలోని ఎన్జీ కళాశాలలోని బీఎస్సీ గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ సదస్సులో ఆయన మాట్లాడారు. లైబ్రరీని వినియోగించుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవి కుమార్, భౌతికశాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, గణితశాస్త్రం విభాగం అధిపతి వెంకట్‌రెడ్డి, తెలుగుశాఖ అధ్యక్షుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్, ఎన్‌సీసీ కేర్ టేకర్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎ.మల్లేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ సిబ్బంది సేవలు ప్రశంసనీయం : డీఎస్పీ

నల్లగొండ: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందేలా కృషిచేసిన సైబర్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న 35 మంది బాధితులకు శనివారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫోన్లు అందజేసి మాట్లాడారు. వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ సిబ్బంది ఫోన్లను ట్రేస్ చేసి ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి బాధితులకు అందజేశారన్నారు. ఇందుకు శ్రమించిన సైబర్ వారియర్ సత్యనారాయణను డీఎస్పీ అభినందించారు.

కార్మికుల భద్రతకు 'నమస్తే'

- కొత్త పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం
- కార్మికుల భద్రత, గౌరవం, సురక్షిత పని వాతావరణమే లక్ష్యం
- మిర్యాలగూడలో 150మంది అర్హులను గుర్తించిన అధికారులు
- ఇప్పటి వరకు 60మంది కార్మికుల పేర్లు యాప్‌లో నమోదు


నమస్తే యాప్‌లో కార్మికుల వివరాలు నమోదు చేస్తున్న మున్సిపల్ అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీల్లో ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల కోసం జాతీయ యాంత్రిక పారిశుద్ధ్య పర్యావరణ వ్యవస్థ (నమస్తే) పథకాన్ని కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మున్సిపాలిటీలో అర్హులైన కార్మికులను గుర్తించి, వారి వివరాలను 'నమస్తే' యాప్‌లో నమోదు చేస్తున్నారు. మరుగుదొడ్ల వ్యర్థాలు తొలగించే కార్మికులు, సెప్టిక్ ట్యాంక్‌లు, మురుగు కాల్వలు, మ్యాన్‌హోల్స్ శుభ్రపరిచే కార్మికులు, చెత్త ఎరుకునే వారు ఈ పథకం కింద లబ్ధి పొందనున్నారు. ఈ పథకాన్ని కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వశాఖ తీసుకొచ్చింది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఇప్పటికే అర్హులను గుర్తించి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం వారి ఇళ్ల వద్ద కు వెళ్లి పేర్లు యాప్‌లో నమోదు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

కార్మికులకు భద్రత, పునరావాసం

పారిశుద్ధ్య పనుల కారణంగా కార్మికులు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. సాధ్యమైనంత వరకు యంత్రాలను వినియోగించి పని చేసేలా చూడటంతో పాటు వారి ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. 'నమస్తే' పథకం పారిశుద్ధ్య కార్మికులకు ఒక వరంగా మారనుంది. కార్మికుల భద్రత, గౌరవం, సురక్షితమైన పని వాతావరణం కల్పించడంతోపాటు, ప్రత్యేక పరికరాలు అందించడం, ఆధునిక సురక్షిత పద్ధతుల్లో శిక్షణ ఇవ్వం, ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించడం ఈ పథకం లక్ష్యాలు. గుర్తించి కార్మికులకు ఆరోగ్య కిట్లు అందజేయడంతో పాటు, యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించే చర్యలు చేపడుతారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎప్పటికప్పుడు వైద్యశిబిరాలు నిర్వహిస్తారు.

చెత్త సేకరణ కార్మికులకు కూడా..

పట్టణాల్లో చెత్త సేకరణ ద్వారా జీవనం సాగించే కుటుంబాలు, డంప్ యార్డులు, చెత్త నిల్వ ప్రదేశాల నుంచి చెత్త సేకరించి అమ్ముకుంటూ జీవనోపాధి పొందున్నా కార్మికులు కూడా ఈ పథకం కింద అర్హులే. ఆ కార్మికులు తమ వివరాలను మున్సిపల్ అధికారులకు అందించి 'నమస్తే' యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. నమోదైన కార్మికులకు భవిష్యత్‌లో కేంద్ర ప్రభుత్వం పింఛన్, ఆర్థిక సాయం అందించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

పథకంలోని ప్రధాన అంశాలు

- ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5లక్షల వరకు వైద్య సదుపాయం.
- పారిశుద్ధ్య సంబంధిత వాహనాల కొనుగోలుకు సబ్సిడీ
- కార్మికుల పిల్లలు చుదవుకునే ఆర్థిక సాయం
- 60ఏళ్ల పైబడిన వారికి ప్రతి నెలా రూ.3వేల వరకు పింఛన్లు
- ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించడం ద్వారా కార్మిక కుటుంబాలకు పునరావాసం.

యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి



కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలో నమస్తే పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రధానం చెత్త ఏరుకునే వారికి, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే వారికి రక్షణ కల్పించనుంది. ఇప్పటి వరకు 150మంది కార్మికులను గుర్తించాం. నేరుగా ఇళ్ల వద్దకు వెళ్లి పేర్లు యాప్‌లో నమోదు చేస్తున్నాం. ఇప్పటి వరకు 60మంది పేర్లు నమోదు చేశాం.

– జి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మిర్యాలగూడ

ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వేములపల్లి : మండలంలోని ఆమనగల్లులో కొలువైన శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఆయన పెద్ద కుమారుడు సాయిప్రసన్నరెడ్డి పెళ్లి పత్రికను స్వామివారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, పిల్లల సందీప్, పుట్టల కృష్ణయ్య, స్వరాజ్యలక్ష్మీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కూలీలకు యూనిఫాం అందజేత


మిర్యాలగూడ : హమాలీలకు యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పనిచేస్తున్న దడవాయి, హమాలి, మహిళా కూలీలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శనివారం కొత్త యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులకు సకాలంలో ధాన్యాన్ని కాంటా వేయాలని, ఎక్కువ చార్జీలు వసూలు చేసి ఇబ్బందులు పెట్టొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఈ వెంకటేశం, అసిస్టెంట్ సెక్రెటరీ బి.మధుబాబు, కాంగ్రెస్ నాయకులు సురేష్, సూపర్‌వైజర్లు శ్రీహరి, శ్రీకాంత్, సుజాత, ఉమా, సిబ్బంది చెన్నానాయక్, పురం రవి, నాగార్జునచారి తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి


సమావేశంలో మాట్లాడుతున్న వర్షిత్‌రెడ్డి

దేవరకొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. మోదీ నాయకత్వంలో దేశం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు వానం నరేందర్‌రెడ్డి, బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, అంకూరి నర్సింహ, నేతాళ్ల వెంకటేష్, సముద్రాల సహదేవ్ తదితరులున్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి


చల్మారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి

హాలియా : కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి బీఆర్‌ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం, హజారిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అనుముల మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్య, నాయకులు చేగొండ కృష్ణయాదవ్, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, దుండిగల వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షులు దుండిగల నరసింహ, వాహబ్, వీర్రాజు, దుబ్బా శివాజీ, నాగరాజు, తోకల అంజయ్య, గురజాల సైదులు, మౌలానా, రేఖ శ్రీనివాస్, జానపాటి బాస్కర్, రవి, పిచ్చయ్య, వంశీ, వెంకటయ్య పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని రంగుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని పాశవారిగూడెంకు చెందిన పాశం పద్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 22,500ల చెక్కును శనివారం ఎమ్మెల్సీ కోటిరెడ్డి అందజేశారు. నిరుపేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, నాయకులు ఆవుల పురుషోత్తం యాదవ్, బీవీ. రమణరాజు, వడ్డె సతీష్‌రెడ్డి, బాబురావు నాయక్, నాయక్, శ్రీనునాయక్, షేక్ జానీ పాల్గొన్నారు.

పదిగంటల పనివిధానంతో శ్రమ దోపిడీ


సమావేశంలో మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ అర్బన్ : మున్సిపల్ కార్మికులతో పది గంటలు పనిచేయిస్తూ వారిని శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు కనీస వేతనం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అందడంలేదని వాపోయారు. మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తలేరని, కనీసం దహన ఖర్చులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. కార్మికులు చనిపోతే దహన ఖర్చులకోసం రూ.20 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య, సీఐటీయూ నాయకులు మల్లు గౌతం రెడ్డి, వెంకన్న, మోహన్, ఈశ్వరయ్య, డీ.మోహన్, లింగయ్య, కళావతి, నాగమణి పాల్గొన్నారు.

గోరింటాకు మహోత్సవం


గోరింటాకు వేడుకలో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

పెద్దవూర : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం ఆషాఢ మాసంలో భాగంగా గోరింటాకు మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయురాళ్లు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా తరి రాము మాట్లాడుతూ ఒకరికొకరు గోరింటాకు పెట్టుకోవడం వలన స్నేహబంధం మరింత బలోపేతం అవుతుందన్నారు. అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, కృష్ణయ్య, చంద్రమణి, శంకర్, భాస్కర్, అనిల్, వాల్యా, జతిన్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, అరవింద్‌రెడ్డి, శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్


రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ : పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ చేయడానికి సంబంధిత శాఖ నుంచి ఎన్‌ఓసీ తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సబ్ రిజిస్ట్రార్ బలరాం, సిబ్బంది ఉన్నారు.

22న రేషన్ కార్డుల పంపిణీ

చందంపేట : నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను ఈనెల 22న ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రేషన్ కార్డులు మంజూరైన వారికి సమాచారం అందించి హాజరయ్యేలా చూడాలని రేషన్ డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, పచ్చిపాల కృష్ణయ్య, పరమేష్, బాషా ఉన్నారు.

ఆలయం వద్ద పూజా సామగ్రి విక్రయానికి వేలం

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వాడపల్లి శ్రీమీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయం వద్ద పూజా సామగ్రి, లడ్డూ, పులిహోర, కొబ్బరికాయల విక్రయానికి శనివారం బహిరంగం వేలం నిర్వహించినట్లు ఆయల చైర్మన్ కొందూటి సిద్దయ్య తెలిపారు. కొబ్బరికాలు, పూజా సామగ్రి విక్రయించుకునేందుకు వేలం రూ.8.01లక్షలు, లడ్డూ పులిహోరాకు రూ.4.76లక్షలు, వాహనాల పార్కింగ్‌కు రూ.90వేలకు వేలం పలికినట్లు పేర్కొన్నారు. దేవాలయ షాప్‌కు కొబ్బరి చిప్పల సేకరణకు సరైన పాటరానందున వాయిదా వేస్తున్నట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.జ్యోతి, దేవాలయ అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

డిండి : విద్యుదాఘాతానికి గురై ఓ ఎద్దు మృతిచెందిన ఘటన శనివారం డిండి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే డిండి మండల పరిధిలోని ఎర్రారం గ్రామానికి చెందిన మహ్మద్ షఫీవుల్లాకు చెందిన ఎద్దు వ్యవసాయ పొలంలో గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. మృతి చెందిన ఎద్దు విలువ దాదాపు రూ. 70 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

హమాలీ కూలి రేట్లు పెంపు

కొండమల్లేపల్లి : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలో సిమెంటు, ఐరన్ హమాలీ కూలి రేట్లు పెంచినట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామిలు తెలిపారు. శనివారం కొండమల్లేపల్లి మార్కెట్‌యార్డులో సిమెంట్, స్టీల్ షాపుల యాజమానులు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పరస్పర అంగీకారం మేరకు హమాలీల రేట్లు పెంచారు. . ఈ సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి వెంకటయ్య, హమాలీ యూనియన్ అధ్యక్షులు సోమ్లా, ఆర్.చందు, గన, శివ, కిషన్, బాలు, పాల్గొన్నారు.

కోతులు, కుక్కల బెడదను నియంత్రించాలి


ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని ఆయా గ్రామాల్లో కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధనావత్ శాంతి, గజ్జల లక్ష్మీ, నరసింహారెడ్డి, జమ్ముల కోటయ్య, సుద్దబోయిన రాములు, రాములు, రవినాయక్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలి

నల్లగొండ టూటౌన్: బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మించొద్దని రూపొందించిన కరపత్రాలను శనివారం నల్లగొండలో పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గాదె శివకుమార్, వాడేపల్లి నవీన్, విజయకుమార్, హర్షిత్, మహేష్, రవీందర్, సుదీర్, శంకర్, స్వప్న, పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులను పరిష్కరించండి


సమావేశంలో మాట్లాడుతున్న రొండి శ్రీనివాస్

మాడుగులపల్లి : రైతుల నుంచి తీసుకున్న భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భూ భారతితో తమ కష్టాలు తీరుతాయని మండల రైతులు ఎంతో ఎదురుచూస్తున్నారని, కాని దరఖాస్తులు స్వీకరించి నెలలు గడుస్తున్నా ఇంకా పరిష్కరించలేదన్నారు. రైతులు నిత్యం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కొందరు అధికారులు మధ్యదళారులను ఏజెంట్లు పెట్టుకొని రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల నాగమణి, చింతచెర్ల శ్రీనివాస్, పిండి వెంకట్‌రెడ్డి, సబ్బు రవీందర్‌రెడ్డి, చింతచెర్ల లింగయ్య, అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాలను సందర్శించిన సీడీపీఓ


బాపూజీనగర్‌లో వృద్ధాశ్రమాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ ఆర్. మమత

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని పలు వృద్ధాశ్రమలను శనివారం మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత సందర్శించారు. బాపూజీనగర్‌లో సంరక్ష ఓల్డేజ్ హోం, అవంతీపురంలోని గురుసాయి వెల్ఫేర్ అసోసియేషన్ వృద్ధాశ్రమాన్ని ఆమె సందర్శించి మౌలిక వసతులపై ఆరా తీశారు. అలాగే వృద్ధుల ఆరోగ్య సమస్యలను, కావాల్సిన మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవంతీపురంలో ఉంటున్న వృద్ధులకు అలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందుబాటులో ఉంటారని సీడీపీఓ వారికి సూచించారు. ఆయా ఆశ్రమ నిర్వాహకులు మోహన్‌రెడ్డి, రమేశ్‌లకు పలు సూచనలు చేశారు. ఆశ్రమంలో ఎప్పటికప్పుడు శుభ్రతను పాటించాలని, పెద్దవారిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఆమె వెంట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ శిరసనగండ్ల విజయలక్ష్మి తదితరులున్నారు.

సోషల్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడిగా వీరేందర్



తిరుమలగిరి(నాగార్జునసాగర్): మాల మహా నాడు సోషల్ మీడియా నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని శ్రీరాంపల్లి గ్రామానికి చెందిన జంగాల వీరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామకపత్రాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరేందర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు టై,బెల్టులు డెస్క్ బెంచీలు బహూకరణ

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలకు డెస్క్ బెంచీలను, విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తన సొంత ఖర్చుతో అందజేశారు. శనివారం పెద్దవూర మండల ఎంఈఓ తరి రాములు, మండల నోడల్ అధికారి శేషులు ఆ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఆట పాటల ద్వారా విద్యనందించడంతో పాటు మధ్యాహ్న భోజన నిర్వహణ చాలా బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ రమ్యతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులకు టై, బెల్టులు అందజేస్తున్న ఎంఈఓ రాములు, ఎంఎన్‌ఓ శేషు

పాఠశాలల్లో బోనాల పండుగ


మిర్యాలగూడ టౌన్ : వాగ్దేవి పాఠశాలలో బోనాలు ఎత్తుకున్న విద్యార్థినులు


హాలియా : శ్రీచైతన్య పాఠశాలలో బోనాల వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హాలియా : పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు బోనాలు అమ్మవారికి ప్రసాదం సమర్పించాయ్యీ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్‌కె యాస్మిన్ మాట్లాడుతూ బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు పోతురాజు వేషధారణతో నృత్యాలు చేయగా విద్యార్థినులు బోనం ఎత్తి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ ఎస్‌కె యాస్మిన్, ఏఓ చాపల నరేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వాగ్దేవి పాఠశాలలో..

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని వాగ్దేవి పాఠశాలలో శనివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బోనాలు ఎత్తుకున్నారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా జరుపుకునే పండుగా బోనాలు అన్నారు. విద్యార్థులు బోనాల పండుగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్ సోమాని శ్రీనుభవ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, నాగరాజు, చిదేళ్ల మాణిక్యం, డాన్స్ మాస్టర్ వెంకట్, ఉపాధ్యాయులు సుష్మ, కిశోర్, వాణి, పద్మ, వెంకటరమణ ఉన్నారు.